**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29.06.2018.**

**<u>సుదీప్ష ఫౌండేషన్ వారి సౌజన్యంతో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ</u>**

వివిధ కారణాలతో రోడ్డు ప్రమాదాలకు గురై అవయవాలు కోల్పోయిన కృష్ణా, ప్రకాశం మరియు గుంటూరు జిల్లాలకు చెందిన 6 గురు చిన్నారులకు మరియు 6 గురు విద్యార్థులకు మొత్తం 12 మందికి సుదీప్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల విలువ కలిగిన కృత్రిమ అవయవాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

ది. 29. 6. 18న ఉదయం బందర్‌రోడ్డులోని కమాండ్ & కంట్రోల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ టి.కాంతి రాణా ఐపిఎస్ గారు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల బారినపడి అవయవాలు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలను పంపిణీ చేయడం గొప్ప విషయమని పేర్కొంటూ, ఈ విధంగా సేవచేస్తున్న సుదీప్ష ఫౌండేషన్ మరియు ఎన్.ఆర్.ఐ. దాతలకు అభినందనలు తెలియజేశారు. విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్దీకరణలో భాగంగా పలు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, తద్వారా గడచిన కొద్ది సంవత్సరాలుగా నగరంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయన్నారు. భవిష్యత్తులో విజయవాడను ప్రమాదరహిత నగరంగా తీర్చి దిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు.

అలాగే సుదీప్ష ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి చిగురుపాటి విమల మాట్లాడుతూ...2007 సం॥లో ఫౌండేషన్‌ను స్థాపించడం ద్వారా ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన బాధితులకు దాతల సహకారంతో కృత్రిమ అవయవాలను మరియు వీల్‌ఛైర్‌లను ఉచితంగా అందించడంతో పాటు యువతకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కలిగించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో సుదీప్ష ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి చిగురుపాటి విమల, సుదీప్ష ఫౌండేషన్ తరపున శ్రీ ఎన్‌వి శ్రీనివాసరావు, శ్రీ కోట రాజశేఖరం, శ్రీ హాజీ మహ్మద్, శ్రీ మూకల అప్పారావు, కుమారి రాచకొండ రాజకుమారి, కృష్ణాజిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్‌ఫేర్ అసోషియేషన్ శ్రీ మోతుకూరి వెంకటేశ్వరరావు, మార్గరెట్ మరియు దాతల తరపున డా॥ వేణుగోపాల్, దోనేపూడి సతీష్, పూటుకూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

--xx--